

# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 16, జూలై 2023 | 16 పేజీలు


## మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష

- వైకుంఠధామంలో నీటి సౌకర్యం కల్పించాలి
- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామాలలో ఏర్పాటు చేసిన వైకుంఠధామంలో నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని పురపాలక సంఘాలు, గ్రామాలలో వైకుంఠధామాలు ఏర్పాటు

2వ పేజీలో...

## ఇక చికిత్స వివరాలు ఆన్‌లైన్‌లో




**రోగి చికిత్స వివరాలు ఆధార్‌తో అనుసంధానం**

**'ఇ-శుశ్రుత్'లో వివరాలు నిక్షిప్తం**

**వైద్యుల మొబైల్‌లోనూ ప్రత్యేకంగా 'ఇ-శుశ్రుత్' యాప్**

ఉమ్మడి ఆదిలాబాద్ ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే వారి వివరాలను 'ఆధార్'తో అనుసంధానం చేయడంతో పాటు వారి వేలిముద్ర (బయోమెట్రిక్) నమోదు చేస్తున్నారు. దీంతో రోగి ఆరోగ్య పరిస్థితులపై ఆన్‌లైన్‌లో హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌కు సంబంధించిన 'ఇ-శుశ్రుత్' లో వివరాలు నిక్షిప్తం అవుతున్నాయి. సదరు వ్యక్తి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్తే 'ఆధార్' నంబర్‌తో గతంలో అతను పొందిన చికిత్స వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో వారికి వైద్య సేవలందించడం వైద్యులకు సులభతరం అవుతోంది. ఇప్పటివరకు కేవలం ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రులకే

వివరాలు 2లో..

## ఇంటర్ అడ్మిషన్లకు పాట్లుపడుతున్న లెక్చరర్లు

- జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు
- ఇప్పటి వరకు చేరిన 1000 మంది విద్యార్థులు
- కొనసాగుతున్న లెక్చరర్ల ప్రచారం
- 2 వేల మంది విద్యార్థులను చేర్పించే లక్ష్యం




2లో...

మంచిర్యాల, ప్రభాతవార్త :

ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకై ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్ల ప్రచారం కొనసాగుతుంది. అడ్మిషన్లకై నానా పాట్లు పడుతున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఎక్కువ శాతం కార్పోరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేరడంతో ప్రభుత్వ కళాశాలల్లో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరలేదు.

## ఉపాధ్యాయులు లేకుంటే.. చదివేది ఎట్లా..!!



**70 మంది విద్యార్థులకు ఇద్దరే టీచర్లు**

**ఒకే రూములో మూడు తరగతులు**

**ఉపాధ్యాయులను నియమించాలంటూ కోరుతున్న తల్లితండ్రులు**

మద్యలోనే నిలిచిపోయిన పాఠశాల బిల్డింగ్ దృశ్యం



2లో...

కుభీర్, ప్రభాతవార్త : ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూళ్లో విద్యను అందిస్తామని ఇంటింటికి వెళ్లి ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారకు. తల్లితండ్రులు ఉపాధ్యాయుల మాటలు నమ్మి గవర్నమెంట్ స్కూలుకు పంపిస్తే చదువు చెప్పేవారు లేకపోవడంతో తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుభీర్ మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూళ్లో 70 మంది విద్యార్థులు ఉన్నారు. టీచర్లు మాత్రం ఇద్దరే ఉండడంతో

## గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి
- టి.ఎస్పి.ఎస్.సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:

ఆగస్టు నెల 29,30 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని టి.ఎస్.పి.ఎస్.సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఎస్.పి.ఎస్.సి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు నెల 29, 30 తేదీలలో ఉదయం, మధ్యాహ్నం వేళలలో గ్రూప్-2 సర్వీసెస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,

2లో...




# ఉపాధ్యాయులు లేకుంటే.. చదివేది ఎట్లా..!!





మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు పాఠాలు బోధించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు. గతంలో ఈ స్కూళ్లో ముగ్గురు టీచర్లు ఉండేవారు. ఈ మధ్యనే ఒకరికి డిప్యూటేషన్‌పై వేరే స్కూల్‌కు పంపించారు.

**- అర్థాంతరంగా నిలిచిపోయిన బిల్డింగ్ నిర్మాణం...**

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఒక బిల్డింగ్ మంజూరైంది. సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి బేస్మెంట్ వరకు పనులు చేసి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఉన్న బిల్డింగ్‌లో పాములు, తేళ్లు వెళ్తున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. టాయిలెట్స్ రూమ్స్ లేకపోవడంతో విద్యార్థులు పాఠశాల పక్కన ఉన్న వ్యవసాయ భూమిలో మలమూత్ర విసర్జనకు వెళ్తున్నారు. ఇది గమనించిన ఆ రైతు తన పొలం చుట్టూ సోలార్ ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు తగ్గట్టు ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా అర్ధాంతరంగా నిలిచిపోయిన బిల్డింగ్ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# ఇంటర్ అడ్మిషన్లకై పాట్లుపడుతున్న లెక్చరర్లు

మొదటి పేజీ తరువాయి

దీంతో లెక్చరర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్వీస్ క్రమబద్ధీకరణ జరిగిన నేపథ్యంలో ఆశించిన స్థాయిలో విద్యార్థులు చేరకపోవడం వారిని కొంత మేరకు నిరుత్సాహానికి గురి చేస్తుంది. అయినప్పటికీ ఇంటర్ బోర్డు అధికారుల ఆదేశానుసారం గ్రామాల్లో ప్రచారం కొనసాగిస్తున్నారు. మే 15 నుండి జూనియర్ కళాశాలల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం జూన్ 1న జూనియర్ కళాశాలలు పున: ప్రారంభమయ్యాయి. నాటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్లు ప్రచారం నిర్వహిస్తూ 50 శాతం మేరకు విద్యార్థులను ఇంటర్మీడియెట్‌లో జాయిన్ చేయించారు. సూర్యాపేట జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్, నెమ్మికల్లు, నడిగూడెం, నేరేడుచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో నేటి వరకు రెగ్యులర్, వృత్తివిద్యా కోర్సుల్లో 1000 మంది విద్యారు ్థలు అడ్మిషన్ అయినట్లు జిల్లా ఇంటర్మీయెట్ విద్యాశాఖ అధికారి(డీఐఈవో) జానపాటి కృష్ణయ్య తెలిపారు. 2 వేల మంది విద్యార్థులను చేర్పించే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లెక్చరర్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులను చేర్పించే పనిలో ఉన్నారన్నారు. ఇటీవల ప్రిన్సిపాల్స్ సమావేశం నిర్వహించి అడ్మిషన్ల పెంపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ఎక్కువగా అడ్మిషన్లు 400 వరకు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అయినట్లు తెలిపారు. 130 మంది విద్యార్థులు హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 116 మంది విద్యార్థులు కోదాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరినట్లు తెలిపారు. కేవలం 80 మంది మాత్రమే తుంగతుర్తి జూనియర్ కళాశాలలో, 81 మంది నడిగూడెం జూనియర్ కళాశాలలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంపిసి, బైపిసి, హెచ్ఇసి, సిఇసి జనరల్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులు క్రాప్ ప్రొడక్షన్, ఈటి, ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు, ఓఎ, ఏఈటి, ఫిజియోథెరపీ కోర్సులను నిర్వహిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కలగనున్నందున వాటిల్లో చేరమని లెక్చరర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. గతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు కొనసాగనున్నాయి. ఈ నెల 7వ తేదీన పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరుతున్నారు. దీ ంతో అడ్మిషన్ల గడువును మరింత పెంచే అవకాశం లేకపోలేదు. అధికారులు సూచించిన లక్ష్యం అమలు చేసేందుకు ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు కృషి చేస్తున్నప్పటికీ ఎంత మేరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి. ఇదిలా ఉండగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇంజనీరింగ్‌లో విద్యార్థులు సీట్లు సాధించేలా ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు చర్యలు తీసుకుంటున్నారు. కొందరు విద్యార్థులు శిక్షణ ద్వారా ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి ఇంజనీరింగ్‌లో సీట్లు కూడా సాధించారు. ఈ క్రమంలో కొంత మేరకు విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంగ్లీష్ సబ్జెక్టులో కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఇంటర్ విద్యలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి ఏటా కొత్త విధానాలను అమలు చేస్తూ ఇంటర్ విద్య అభివృద్ధికి కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలు మనుగడ సాగించాలంటే విద్యార్థుల సంఖ్య పెంపు ఎంతైనా అవసరం. కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్ క్రమబద్ధీకరించిన నేపథ్యంలో పోస్టులు నిలబడాలంటే కోర్సుల్లో విద్యార్థులు చేరాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో లెక్చరర్లు అడ్మిషన్ల పెంపుకు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు సిద్దంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఇందు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిబ్బందని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో టి.ఎస్.పి.ఎస్‌సి.,ఆర్.టి.సి ఆధ్వర్యంలో బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాఓ 55 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 17 వేల 136 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఆగస్టు 29,30 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్ష నిర్వహణ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ తహసిల్దార్ శ్రీనివాస రావు దేశ్‌పాండే, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష

మొదటి పేజీ తరువాయి

చేయడం జరిగిందని, ఈ క్రమంలో జిల్లాలోని వైకుంఠధామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి వైకుంఠధామంలో నీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా అంతరాయం లేకుండా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పైప్‌లైన్లు దెబ్బతిన్న చోట యుద్ధప్రతిపదికన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి త్రాగునీటి సరఫరాను పున:రుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సి.ఈ. జ్ఞాన కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వ రావు, మిషన్ భగీరథ ఈ.ఈలు అంజన్ రావు, మధుసుధన్, డి.ఈ.లు., ఏ.ఈ.లు డివిజనల్ పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఆన్‌లైన్‌లో చికిత్స వివరాలు

మొదటి పేజీ తరువాయి

పరిమితమైన ఈవిధానాన్ని ఇపుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అమలు చేస్తున్నారు. చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే వారి ఓపి చీటీలు ఇచ్చేటప్పుడు ఆధార్ నమోదు ప్రక్రియ కొంతకాలంగా నిర్వహిస్తున్నప్పటికీ తాజాగా బయోమెట్రిక్ విధానంతో వారి వివరాలను నమోదు చేయడాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడతారు. 'ఇ-శుశ్రుత్' వెబ్‌సైట్‌లో రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రుల్లో రోజూ నమోదయ్యే వాటితో పాటు ఆనెలలో అప్పటివరకు నమోదైన ఓపి, ఐపి, అత్యవసర, ల్యాబ్ టెస్టుల వివరాలు తెలుసుకోవచ్చు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఐపి, ఓపి వివరాలను మాత్రమే నమోదు చేస్తుండగా త్వరలోనే ల్యాబ్ వివరాలను సైతం బయోమెట్రిక్ విధానంతో నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## వైద్యులకూ యాప్...

చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే వారి వివరాలను బయోమెట్రిక్ విధానంతో అనుసంధానం చేస్తుండగా వారికి చికిత్స చేసిన వైద్యులు సైతం తమ చికిత్స వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వైద్యుల మొబైల్‌లో 'ఇ-శుశ్రుత్'యాప్‌ను ఇన్‌స్టాల్ ఛేసి ఎవరికివారుగా యూజర్ నేమ్, పాస్‌వర్డ్ ఇస్తారు. దీని ప్రకారంగా వారు చికిత్స చేసిన రిపోర్టును ఫోటో తీసి యాప్‌లో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. బయోమెట్రిక్ విధానంలో ఔట్ పేషెంటు, ఇన్ పేషెంట్ తదితర వివరాలను సైతం 'ఇ-శుశ్రుత్' వెబ్‌సైట్‌లోనే నమోదు చేస్తుండటంతో వైద్యుల చికిత్స వివరాలు తెలిపే షీట్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేయగానే సంబంధిత రోగి వివరాలతో లింక్ అవుతుంది.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక సర్‌సిల్క్ చౌరస్తా నుండి సర్దార్ బస్తీ వరకు ఇటీవల మంజూరైన సీసీ రోడ్డు పనులను శనివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. మంజూరైన ఈ రోడ్డు వలన రైల్వే స్టేషన్‌కు వెళ్లే వారికి మరియు సర్దార్ బస్తీకి వెళ్లే వారికి ఎంతగానో ఉపయోగడపడుతుందని కాలనీవాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోడ్డు పనులను మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అంజయ్య, కౌన్సిలర్లు కనుకుంట్ల శివ ప్రసాద్, వంగరి సాగరిక, మహేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వివి ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న ఎరువుల పంపిణి కార్యక్రమాన్ని శనివారం ఈదులవాడ గ్రామ పంచాయతీలో ఎంపిపి ప్రారంభించి రైతులకు యూనియా బస్తాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, సర్పంచ్ బూసి భీమేష్, రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడులను ఎదుర్కొవడానికి పోలీసు అధికారులకు అవగాహన కార్యక్రమం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలోని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి శనివారం రోజు ఆర్కె కన్వెన్షన్ హాల్‌లో ఓం శాంతి నిలయం బ్రహ్మకుమారి వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారకు. ఈ సందర్భంగా అలజడులతో కూడిన సందర్భంలో సంతోషంగా ఉండాలి, మన జీవితంలో వచ్చే ఒత్తిడులను ఎలా మనం ఎదుర్కొవాలి, వాటిని ఎలా అధిగమించాలని అనే విషయాలపై రాజస్థాన్ నుంచి వచ్చిన బికె సంధ్య అక్క, నిర్మల్ ఓం శాంతి నిలయం బికె సంతోష్ అక్క, వారిచే దాదాపు 350 మంది పోలీసు అధికారులకు అవగాహన సదస్సు ను నిర్వహించారకు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) వెంకటేశ్వర్లు, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ రవీంధర్‌రెడ్డి, ఎస్బిఐ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, నిర్మల్ పట్టణ, గ్రామీణ సిఐలు పురుషోత్తం చారి, శ్రీనివాస్, సోన్ సిఐ నవీన్‌కుమార్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది, మహిళా సిబ్బంది, హోమ్‌గార్డ్స్ పాల్గొన్నారు.





# సోన్ మండలంలో స్థానికేతరుల పేర్లతో ఈజీఎస్ పనులు చేయడంపై ఎంపిపి ఆగ్రహం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
సోన్ మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో ఇతర వ్యక్తుల పేరుతో ఈజీఎస్ పనులు చేయడంపై ఎంపిపి బర్ల మానస హరీష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వ్యక్తి కాకున్నప్పటికీ అతని పేరుపై ఎలాంటి భూమి లేనప్పటికీ అతని పేరుతో ఇతర వ్యక్తుల వ్యవసాయ క్షేత్రంలో పశువుల షెడ్డు, పంటకల్లం, నిర్మాణం చేపట్టినట్లు సోషల్ ఆడిట్‌లో బయటపడిందని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో పనులు చేయించడం సరికాదని హెచ్చరించారు. అవకతవకలకు పాల్పడిన ఈజీఎస్ సిబ్బందిపై తగు చర్యలు తీసుకుని, అమౌంట్‌ను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో నిర్వహించిన ప్రజా వేదికలో రికవరీ చేసిన అమౌంట్‌ను చూపించాలని డిఆర్డీవోను ప్రశ్నించారు. పాక్‌పట్ల గ్రామంలో జరిగిన పనులపై విచారణకు ఆదేశించామని వారంలోపు అమౌంట్ రికవరీ చేస్తామని డిఆర్‌డివో పీడీ తెలిపారు.





# కలగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**ఖానాపూర్, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని విద్యార్థులు ఉన్నత విద్యను చదువుకోవాలనుకుంటే వందల కిలోమీటర్లు వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ నాయకఉలు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే డిగ్రీ కళాశాల ప్రారంభిస్తామని అన్నారు. కానీ ఎన్నికలు అయిపోయి చాలా సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటిదాకా డిగ్రీ కళాశాల జాడని కనిపిస్తలేదు అని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందని, అందులోనే విద్యా నిరుపేద రైతుల ప్రజలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు కూడా లేకపోవడం వలన 100 కిలో మీటర్లు వెళ్లి చదువుకోవడం కష్టంగా మారింది. బడుగు, బలహీనమైన పేద విద్యార్థులు చదువుకోవడం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చుపెట్టి ఇబ్బది పడాల్సి వస్తుంది. ఖానాపూర్‌లో ప్రభుత్వం నుంచి ఉన్నత విద్యాసంస్థలు ప్రారంభించాలని చాలా మంది విద్యార్థులు ఆశ చూస్తున్నారు. వెంటనే ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.




# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**కడెం, ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో దిగి 10 రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. శనివారం మధ్యాహ్నం కడెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మె శిభిరాన్ని వారు సందర్శించి కార్మికులకు మద్దతుగా బైఠాయించి మాట్లాడారు. సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలి కానీ కార్మికుల పట్ల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిడివోలు కార్యదర్శులు వేరే వాళ్లను పనికి పెట్టుకుంటామంటూ భయభ్రాంతులకు గురిచేస్తూ సమ్మెను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేయడం మానుకోవాలని సిఐటియు జిల్లా కమిటి విజ్ఞప్తి చేస్తుందన్నారు. కార్మిక లేబర్ యాక్ట్ ప్రకారం కార్మికులు సమ్మెబాట పట్టారన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన రామారావు పాటిల్

**కుభీర్, ప్రభాతవార్త :**
కుభీర్ మండలంలోని మాలేగామ్ గ్రామానికి చెందిన హనుమంతు ఇటీవల మాంజ్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. దీంతో వీరి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తపరిచారు. వీరితో పాటు మీర్జాపూర్ ఎంపిటిసి రజాక్, కుభీర్ మాజీ ఎంపిపి నాగేష్, చంద్రకాంత్, డాక్టర్ గంగాధర్, పాపయ్య, శేఖర్, ప్రసాదరావు, హనుమాన్లు, ప్యాట లక్ష్మణ్, గులాబ్ నాయక్, సాయినాథ్, కనకయ్య, ఫిరోజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# నిర్మల్ వార్త



## బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మెహందీ కార్యక్రమం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మెహందీ కార్యక్రమంను నిర్మల్ పట్టణంలోని ఈశ్వర సాయి అపార్ట్‌మెంట్‌లో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు రజిని వైద్య, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు సామ భూలక్ష్మి, అపార్ట్‌మెంట్ సోదరీమణులు పాల్గొని మెహందీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

## పోడు సాగుదారులందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలి : టిఎజీఎస్

పోడుసాగుదారులందరికీ హక్కు పత్రాలివ్వాలని కలెక్టర్‌కు వినతి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి శనివారం రోజు వినతిపత్రం అందజేయడం జరిగింది. తొడసం శంభు టిఎజీఎస్ నిర్మల్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి సాటిలైట్‌తఓ సర్వేచేసి అరకొర పట్టాలు ఇచ్చి చేతులు దులిపే ప్రయత్నం చేస్తుందని, ఎన్నో సంవత్సరాల నుంచి పోడు వ్యవసాయం చేస్తూ హక్కు పత్రం వస్తుందని ఆశతో ఉన్నవారికి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే రీసర్వే చేసి పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించవల్సి ఉంటుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాట్లే లింబారావు, మెస్రం నాగరావు, పుర్కా రవి, చక్కటి సేజరావు, నైతం నాగరావు, కోరం రైతు, కోవా ఇంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ శనివారం రోజు పురపాలక సంఘం కార్యాలయానికి వచ్చే క్రమంలో పట్టణంలోని చైన్‌గేట్ ప్రాంతంలో ప్రమాదవశాత్తు రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడం జరిగింది. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు చిన్నారులు, మరో ఇద్దరికి గాయాలు అయి రక్తంతో ఉన్నారు. అదేమార్గంలో వెళ్తున్న మున్సిపల్ చైర్మెన్ వెంటనే స్పందించి తన కారుని ఆపి స్వయంగా తానే చిన్నారులతోపాటు గాయాలపాలైన మరో ఇద్దరిని తన కారుడలో ఎక్కించి స్థానిక దేవెంధర్‌రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లి దగ్గరుండి చికిత్స చేయించారు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ ప్రవీణ్‌ని అడిగి తెలుసుకున్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తుంది

**- రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థికి ప్రోత్సాహకంగా చెక్కు అందజేత**
**- ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన మంచిర్యాల జిల్లాకు చెందిన విద్యార్థిని శ్రీరాముల హరితకు ప్రోత్సాహకంగా 5లక్షల రూపాయల చెక్కు అందజేసినట్లు ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ తెలిపారు. శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి విద్యార్థినికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి విశేష కృషి చేస్తుందని అన్నారు. కార్పొరేట్ తరహా పూర్తి మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ఉన్నత విద్య, విదేశీ విద్య అభ్యసించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలోని వేమనపల్లి మండలం చామనపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల వెంకటేష్ రాజేశ్వరి దంపతుల కూతురు శ్రీరాముల హరిత మందమర్రి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యార్థినికి ప్రోత్సాహకంగా 5 లక్షల రూపాయల చెక్కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి





**జన్నారం, ప్రభాతవార్త:** జన్నారం మండలంలోని కవ్వాల్‌లో గల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను విద్యార్థులతో అడిగి తెలుగుసుకున్నారు. తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల పరిసరాలను అలాగే వంట సరుకులను, విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆమె అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి అంటువ్యాధులు సోకకుండా జాగ్రత్తగా ఉండాలని ఆమె అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఆ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు శ్రీరాం, కిషన్ రావ్, సునీత, అనసూయ, మాలతి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూముల క్రమబద్ధికరణ పనుల పర్యవేక్షణ

**జన్నారం, ప్రభాతవార్త:** జీవో.58,59 ప్రకారం ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పనుల పర్యవేక్షణకు మంచిర్యాల జిల్లా ఆర్డీవో వేణు శనివారం రోజున మండలంలో పర్యటించి క్రమబద్ధీకరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణకై జీవో 58,59 ప్రకారం ఇండ్ల స్థలాలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్, బీమారం హాజీపూర్ డిప్యూటీ తాహసిల్దార్ సుమన్, హరిత తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా స్టోర్స్, అండర్ గ్రౌండ్ గనులను సందర్శించిన అండర్ గ్రౌండ్ మైన్స్ జియం.సిహెచ్.జగన్‌మోహన్ రావు



**మందమర్రి, ప్రభాతవార్త:** మందమర్రి ఏరియాలోని స్టోర్ కాజీపేటలో ఉన్న అండర్ గ్రౌండ్ బొగ్గు బావులను అండర్ గ్రౌండ్ మైన్స్ జీయం. జగన్ మోహన్ రావు సందర్శించారు. అనంతరం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి, అధికారులతో సమావేశమై అండర్ గ్రౌండ్ మైన్స్‌కి కావలసిన మెటీరియల్స్ ఎస్.డి.యల్ యంత్రాల పనితీరును, ఇతర ముఖ్యమైన సామాగ్రి గురించి అడిగి తెలుసుకుని అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు.జీయం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా ఈఅండ్ఎం నాగరాజు, ఏరియా వర్క్ షాప్ డి.జి.యం నరసింహరాజు, పర్చేస్ డి.జి.ఎం సురేష్ అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు



**మందమర్రి, ప్రభాతవార్త:** మందమర్రి ఏరియాలో ఇల్లందు క్లబ్‌లో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలని సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు జి.యశోద మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో సింగరేణి అధికారులు సతీమణులు మహిళలు యువతులు ఆనందంగా పాల్గొన్నారు. ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాడ మాసంలో వర్షాలు పడడం వలన వాతావరణం చల్లబడి ఒంట్లో వేడి అలాగే ఉంటుందని బయటి వాతావరణానికి సమానంటా మన శరీరం మారదు కాబట్టి గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉన్నందున రోగ నిరోధక శక్తిని పెంచి రక్తప్రసరణ సక్రమంగా జరిగేలే చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు ఆనందంగా జరుపుకున్నారు.



# మంచిర్యాల వార్త

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బోనాల సంబరాలు



**జన్నారం, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రపంచానకి చాటి చెప్పిన పండుగ బోనాలు. ఈ పండుగ పురస్కరించుకొని స్థానిక పాఠశాల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంబరాలు ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ మోనాలు సాధారణంగా జులై, ఆగస్టు నెలలో వచ్చే ఆషాడ మాసం సందర్భంగా జరుపుకుంటారు. పండుగ మొదటి, చివరి రోజులలో ఏల్లమ్మ, పోచమ్మ దేవత కోసం ప్రత్యేక పూజలు చేస్తారు. బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం, ఇది మాతృదేవికి నైవేథ్యం ఇంట్లో ఉన్న జానపద ప్రజలు పాలు, బెల్లంతో పాటు నూనె మట్టి లేదా ఇత్తడి కుండలో వండుతారు, వీటిని వేప ఆకులు, పసుపు వెర్మిలియన్లతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తమ తలపై మోసుకెళ్లి దేవాలయాల వద్ద ఉన్న మాతృదేవికి గాజులు, చీరలతో సహ బోనం సమర్పణ చేస్తారు. బోనాలలో మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, దోక్కలమ్మ, పెదమ్మ, పోలరమ్మ, అంకలమ్మ, మరేమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో ఆరాధించడం జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.టి.ఏ సమావేశంలో విద్యార్థులుగా మారిన తల్లిదండ్రులు

**- మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పండించారు**



**మంచిర్యాల, ప్రభాతవార్త:** శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం తల్లిదండ్రుల సమావేశం హెం.ఎం మాడుగుల దుర్గయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తల్లిదండ్రుల పరిచయ కార్యక్రమం విద్యార్థుల అభిరుచులు, వేసవి సెలవుల్లో గడిపిన విధానం, ఆహారపు అలవాట్లు విద్యాభివృద్ధికై తల్లిదండ్రులు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు వివరించారు. అనంతరం తల్లిదండ్రులను తరగతి గదిలో భాగస్వామ్యం చేస్తూ డిజిటల్ బోర్డుపై పాఠాలు బోధించారు. తల్లిదండ్రులచే మాట్లాడారు. పాఠశాల జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ఇంటింటా చదువలు పంట గురించి చర్చించి పిల్లలు ఇంట్లో చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రోజు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తల్లిదండ్రులు పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏ.వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, గుండేటి యోగేశ్వర్, రేని రాజయ్య, నాగరాజు తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడును

**మందమర్రి, ప్రభాతవార్త:** 17.07.2023రోజున ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మందమర్రిలోని సిఈఆర్ క్లబ్‌లో డాక్టర్ విశ్వనాథ మహర్షి (మాతా రిసెరన్చ ఇన్సిటిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద హైదరాబాద్) ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడబును కావున ఈ వైద్య శిబిరానికి ఇంతకు ముందు హాజరైన వారు ఇప్పుడు కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరు హాజరై ఈ అవకాశమును ఉపయోగించుకోగలరని సింగరేణి సంస్థ ఒకన ప్రకటనలో తెలియజేసింది.

# పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు తెలిపిన అజ్మీరా ఆత్మారామ్ నాయక్

కెరమెరి ,ప్రభాతవార్త :

నార్నూర్, కెరమెరి మండలాలలో గ్రామ పంచాయతీ పారిశుద్య కార్మికుల రిలే నిరాహార దీక్ష పది రోజులకు చేరుకోవడంతో వారికి శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజ్మీరా ఆత్మారామ్ నాయక్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా పది రోజులుగా వారు రిలే నిరాహార దీక్ష కూర్చుంటే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి ఇప్పటి వరకు వారిని పట్టించుకున ప్రయత్నం కూడా చేయలేదని కేసిఆర్ గతంలో ఇచ్చిన హామీలు మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి 26 వేల జీతం ఇస్తామని వారి కష్టాన్ని దోచుకుంటుందని అన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, చైర్‌పర్సన్ కోవలక్ష్మి ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలను మరియు ఉద్యోగస్థులను మోసం చేస్తూ రెండు దఫాలుగా గెలిచి వీరి సమస్యలను



అసెంబ్లీలో ప్రస్తావించకుండా వీళ్లను మోసం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వాటిరితో పాటు బీజేపి జిల్లా ఉపాధ్యాక్షులు బానోత్ వెంకట్ నాయక్, మాజీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్, మండల నాయకులు పవన్, రవీందర్ నాయక్, నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతీ పౌరుడి బాధ్యత

పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :



పెంచికల్‌పేట్ మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమావేశంలో తహసీల్దార్ సరిత మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజా స్వామ్యం ప్రభుత్వంలో ఒక ఆయుధం లాంటిదని ప్రతీ గ్రామంలో యువత విద్యావంతులు ముందుకు వచ్చి ఓటు నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సంద్వినియోగం చేసుకోవాలి

... 12 మందికి ఉచిత కంటి పరీక్షలు

... డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ అనిత

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ నందు శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి,-చంద్రయ్య మెమోరియల్ సరీస్వసు సొసైటి ఆధ్వర్యంలో శనివారం 12 మందికి ఉచిత కంటి ఆపరేషన్‌ల నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ అనితలు తెలిపారు. ప్రతీ శనివారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆపరేషన్‌లు అవసరమున్న 12 మందిని ఉచిత భోజన సదుపాయం, ప్రయాణ చార్జీలు సమకూర్చి ఆపరేషన్ల నిమిత్తం పంపించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అవసరమున్న వారికి ఉచిత ఆపరేషన్‌లు చేయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, కీమ్స్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో పంచాయతీ కార్మికుడు మృతి

కెరమెరి ,ప్రభాతవార్త :



మండలంలోని నాగెపెల్లి గ్రామ పంచాయతీలో మల్టిపర్పస్ కార్మికునిగా పనిచేస్నున్న గొడిసెల మల్లయ్య(50) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందినట్లు కుటుంభీకులు తెలిపారు. పంచాయతీ పనులు ముగించుకుని ఇంటికి వచ్చి శుక్రవారం రాత్రి భోజనం చేసి పడుకున్న మల్లయ్య కొద్ది సేపటికి ఛాతిలో నొప్పిగా ఉందని కుటింభీకులకు చెప్పి నీళ్లు తాగి పడుకున్నాడు. ఉదయం ఎంతసేపైనా లేవకపోవడంతో కుటింభీకులు వెళ్లి చూడగా మృతిచెందినట్లు వారు తెలిపారు. సర్పంచ్ వశాకే నిహారిక, బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

## శుభోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బోనాల పండుగ

**- బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ పడగల మానస**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల పండుగను శుభోదయం పాఠశాల విద్యార్థులు అత్యంత వైభవంగా, పోతురాజు విన్యాసాలతో సాంస్కృతిక నృత్యాలతో జరుపుకున్నారు. విద్యార్థులు ధరించిన వేషధారణ మండల ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ బోనాల వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ అన్నారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని, నడవడికను విద్యార్థులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస, శుభోదయ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడగల రాజు, ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, అనిల్, మాధవి, అనిల్ కుమార్, మాధవి, లావణ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘం కొత్త పాలకవర్గాన్ని ఘన సన్మానం

**- సన్మానించిన ఆసరి బాలరాజు యాదవ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల యాదవ సంఘం కొత్త పాలకవర్గాన్ని జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో మండల కమిటీ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు గోగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు దొంతుల చంద్రం యాదవ్, కోశాధికారి గోగు శ్రీనివాస్ యాదవ్, సహాయ కార్యదర్శి జీల కనక రాజు యాదవ్‌లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా బాలరాజు మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉండి అన్ని రంగా ల్లో రాణించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఆసరి బాలరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మిరాల శ్రీనివాస్ యాదవ్, జంగం శ్రీనివాస్ యాదవ్, బీనవేణి మల్లేశం యాదవ్, చెన్నవేణి తిరుపతి యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## చివరి ఆయకట్టు వరకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



చివరి ఆయకట్టు వరకు నీందరించడమే లక్ష్యమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని వట్టి వాగు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వట్టివాగు ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం కొంత వర్షపాతం పరిస్థితులు ఉన్నప్పటికి పత్తి పంటకు కాలువ నీటిని వినియోగించుకోవాలన్నారు. కాలువ ఎక్కడైనా పూడికతీత అవసరమైతే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సాధ్యమైనంత మేరకు ఎప్పటికప్పుడు పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, ఇరిగేషన్ ఈఈ గుణవంతరావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, వైస్ ఎంపిపి మంగ పెంటయ్య, సర్పంచ్‌లు భీమేష్, బాపురావు, ఆత్రం దినకర్, ఎంపిటిసి శంకర్, ఏఈషేక్ జాని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించిన కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్

సిర్పూర్ (టి),ప్రభాతవార్త :




సిర్పూర్ (టి) మండలంలోని ప్రసిద్ధి గాంచిన టోంకిని ఆంజనేయ స్వామి ఆలయానికి కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్ బి. హరిరామ్ శనివారం కుటుంబ సభ్యులతో మొక్కులు చెల్లించుకున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో పనిచేసేటప్పుడు టోంకిని ఆంజనేయ ఆలయంలో మొక్కులు అలాగే ఉండిపోయాయని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రజలకు మేలు జరిగే విధంగా రైతులకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టు డిజైన్ ఏర్పాటు చేసి ప్రాజెక్టులు కట్టడం జరిగిదని అన్నారు. మొక్కులు తీరుస్తానని ఎన్నో రోజుల కోరికను ఈ రోజు వచ్చి మొక్కుఉలు తీర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఆయనను కమిటి వారు సర్పంచ్ స్వప్న రాందాస్, మరిరామ్‌ని శాలువాతో సన్మానించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమంల చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆయన వెంట ఆసిపాబాద్ మార్కెట్ కమిటి చైర్మనన గాదవేణి, మల్లేష్, వైస్ ఎంపిపి సత్యనారాయణ, టోంకిని సర్పంచ్ స్వప్న రాందాస్, ఆలయ కమిటి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత

**నేరడిగొండ, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శనివారం పోడు భూముల యూనియన్ అధ్యక్షులు గస్కంటి రవి ఆయా గ్రామాల ప్రజలతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంఆర్ఓ పవన్ చంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు భీమ్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన నేతలు అయినటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలందరూ ఎటువంటి జీవనాధారం లేక పోడు భూములపై ఆధారపడి ఎన్నో ఏళ్లుగా ఆ భూమిని నమ్ముకొని ఆ భూమిలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఇంకా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సర్వే చేసిన భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో పోడు భూముల యూనియన్ అధ్యక్షులు గస్కంటి రవి, ప్రజాప్రతినిధులు భీమ్‌రెడ్డి, లింగన్న, నేరడిగొండ మండల కేంద్రంలోని ఉన్న ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## బీసీలను ఆకట్టుకునేందుకు సంక్షేమ పథకాలు పేరిట కొత్త మోసాలు

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బీఆర్ఎస్ పార్టీ గుండెల్లో గుబులు పుట్టిందని, బీసీలను ఆకట్టుకునేందుకు వారి కోసం సంక్షేమ పథకాలు పేరిట కొత్త మోసాలకు తెరలేపిందని ఈప్రభుత్వమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ బీసీలను గొల్ల కురుమలను మోసం చేసిన విధానం చూస్తుంటే ఎన్నికల్లో తాము గెలవమని ప్రజలను మభ్య పెడుతూ సంక్షేమ పథకాలు చూపిస్తూ మళ్లీ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా బీసీలను మోసం చేసేందుకు బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామని ప్రకటించారు. దీనికి గాను వేల మంది బీసీ నిరుద్యోగ యువకులు కులవృత్తుల వాళ్లు అర్జీలు పెట్టుకున్నారు. దీనికి సమయం కొద్దిగా మాత్రమే ఇచ్చి వారి నరకయాతనకు గురి చేశారన్నారు. బీసీలకు, గొల్లకురుమలకు ప్రకటించిన పథకాలను 15రోజుల్లో అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలోని ఎమ్మెల్యేల ఇంటిని స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న ఇంటిని ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లోక ప్రవీణ్., రత్నాకర్‌రెడ్డి, జోగురవి, మయూర్ చంద్ర, చిల్కూరి జ్యోతిరెడ్డి, శ్రీనివాస్, సాయి, ముకుంద్, సూర్య పాల్గొన్నారు.



## డీఆర్‌డీఓ పీడీ కిషన్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

**- నియామకంలో ఉట్నూర్ అంబేద్కర్ అసోసియేషన్ పాత్ర అమోఘం**

**ఉట్నూర్, ప్రభాతవార్త:** వారం క్రితం దళిత జిల్లా అధికారి డీఆర్‌డీఓ పీడీ కిషన్ అన్యాయంగా, ఆకారణంగా వేటు వేసిన వెంటనే స్పందించి దళిత సంఘాలకు సమాచారం చేరవేసి, గత కాలంగా దళిత జిల్లా మండల అధికారులపై జరుగుతున్న అన్యాయాలపై వివరించి సంఘాల ఏకీకృతంలో సమస్య ఆది నుంచి పీడీని మళ్లీ ఆదేస్థానంలో నియమించే వరకు విజయం సాధించే వరకు కృషి చేసిన ఉట్నూర్ అంబేద్కర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్, అధికార ప్రతినిధి బొంకంటి సుభాష్, నార్నూర్ మండల కోశాధికారి మానే సంతోష్ కృషిని పలువురు అభినందిస్తున్నారు. వారం రోజులుగా ఈ సమస్య పరిష్కారానికి శుక్రవారం ఎమ్మెల్యే జోగురామన్న, ఎంపీ సోయం బాపురావుతో వివరించి వారు పంచాయతీ రాజ్ చీఫ్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియాతో మాట్లాడి జిల్లా డీఆర్‌డీఏ పీడీగా మళ్లీ కిషన్‌నే నియమించేలా ఒత్తిడి చేయడం జరిగింది. ఈ విజయంలో దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, మహర్ బేటాలియన్ జిల్లా నాయకులు శైలందర్ వాఘ్మారే, తేజరావు మస్కే దయానంద్ కాంబ్లే, దాదాసాహెబ్ జబడే, లక్ష్మీకాంత్ కాంబ్లే, భీంరావు వాఘ్మారే, మునీశ్వర్, నాగోరావ్ జిల్లా నాయకులు కృషి చేయడం పాల్గొన్నారు.



## 17న ఇంద్రవెల్లికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాక




**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:** ఈనెల 17న బహుజనుల ఆత్మబంధువు, ప్రశ్నించే గొంతుక, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇంద్రవెల్లి మండల కేంద్రానికి రానున్నట్లు బీఎస్పీ మండల అధ్యక్షులు పెందూర్ ఆంకుష్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనుల బతుకులు మారాలంటే బీఎస్పీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈనెల 17న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రానున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, అమరవీరుల స్తూపానికి నివాళులర్పిస్తారన్నారు. అలాగే ఇచ్చోడ మండల కేంద్రంలోని పార్క్ గార్డెన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో తలపెట్టిన బహుజనుల ఆత్మగౌరవ సభలో పాల్గొంటారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఉట్నూర్ డివిజన్ అధ్యక్షులు సోన్‌కాంబ్లే సునీల్, ఇంద్రవెల్లి మండల మహిళ విభాగం అధ్యక్షురాలు సోన్ కాంబ్లె సుకేష్మా, పట్టణ అధ్యక్షుడు భవాలే కిరణ్, ఉపాధ్యక్షులు కాంబ్లె దీపక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్ పుట్టిన రోజు వేడుకలు



**ఉట్నూర్, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ ఆధ్వర్యంలో శనివారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో బాగుండాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీజ్, సడిగే రాజ్‌కుమార్, కలేర రవి చందర్, స్వామి, హన్మంత్, పాల్గొన్నారు.

## మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

**నేరడిగొండ, ప్రభాతవార్త:** యువతకు ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో పవన్ చంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని యువత అంతా ఏకమై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎంతో యువత క్రీడల వైపు మొగ్గు చూపుతున్నారని, ఎన్నో రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, కానీ యువతకు ప్రాక్టీస్ చేసుకోవడానికి క్రీడా ప్రాంగణం లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అల్లం రాకేష్, జాదవ్ పవన్ కళ్యాన్; సబ్బే సంతోష్, పాందు పోచంపల్లి, సాయి, నవీన్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## ఐటీడీఏ పీఓను కలిసిన దుర్గం ట్రస్ట్ చైర్మన్

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



ఇటీవల ఐటీడీఏ నూతన పీఓగా నియమితులైన చాహత్ బాజ్‌పాయ్‌ని దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ ఉట్నూర్‌లోని పీఓ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని పీఓకు విన్నవించారు. ఆయన వెంట రాజారెడ్డి, రామేశ్వర్, రఘు సలాద్దీన్, నితిన్ పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్**



**ఉట్నూర్, ప్రభాతవార్త:** ఖానాపూర్ నియోజక వర్గంలోని ఉట్నూర్ మండలం లో గల పులిమడుగు, సాకెర (బి), జైత్రంతండా గ్రామా ల్లో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు గ్రామ సమస్యలను పరిష్కరించాలని విన్నవించగా, వెంటనే స్పందిస్తూ అధికారులను పిలిపించి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈసందర్భంగా గ్రామంలో కావ్సిన చిన్న చిన్న మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని అధి, కారులను ఆదేశించారు. వారి వెంట ఉట్నూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

## జంతువుల పట్ల అందరికి ప్రేమ ఉండాలి

**-ప్రిన్సిపాల్ స్వర్ణలత**



**బోథ్, ప్రభాతవార్త:** జంతువుల పట్ల అందరికి ప్రేమ ఉండాలని ప్రిన్సిపాల్ స్వర్ణలత అన్నారు. ఈ జంతువులపై ప్రేమ చూపడంను పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని అన్ని హై స్కూల్‌లో అవగాహన కార్యక్రమాలుచేపట్టడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శనివారం జంతువులకు పరిశుభ్రమైన ఆహారం, నీళ్ల గిన్నెలలో ఒక ప్రదేశంలో ఏర్పాటు చేయాలన్నారు. జంతు ప్రేమికుడు లక్ష్మణ్ మోల్గెటి రాసిన దజర్ని ఆఫ్ బంటి, చిక్కు పుస్తకం ద్వారా జంతువుల పట్ల ప్రేమగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఇచ్చోడ గురుకుల ప్రిన్సిపాల్ వినోద్ సౌద, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, చరణ్, రమేశ్, సైన్స్ ఉపాధ్యాయులు సంతోష్, 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించాలి



**బోథ్, ప్రభాతవార్త:** మండలంలోని హనుమాన్‌నగర్ నుంచి పెద్దల గుట్ట హనుమాన్ మందిరం వరకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ ఏఈ, సర్పంచ్‌లకు ఆలయ కమిటీ అధ్యక్షుడు సభ్యుడు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడ రావుల శంకర్ సభ్యులు ఇట్టేడి మోహన్‌రెడ్డి, సోమ శంకర్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన మంచినీరు సరఫరా

### -రాష్ట్రంలో 12వేల 769 గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు -మిషన్ భగీరథను ప్రశంసించిన ఐక్య రాజ్యసమితి -ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్కసుమన్



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

ప్రతి ఇంటికి సురక్షిత శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి నివాసానికి సురక్షిత మంచినీరు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని 12వేల 769 గ్రామాలకు సురక్షిత మంచినీటిని అందిస్తున్నామని, ఐక్యరాజ్యసమితితో పాటు పలు విదేశీ సంస్థలు మిషన్ భగీరథ పథకాన్ని ప్రశంసించాయని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలోని 102 గ్రామపంచాయతీలు, 3 మున్సిపాలిటీల పరిధిలోని 64 వార్డుల వారీగా మిషన్ భగీరథ, గ్రిడ్ పనులను కొనసాగుతున్నాయని, అధికారులు రోడ్ మ్యాప్ నిర్ధేశించుకుని ఆగస్టు 15వ తేదీలోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 283 ట్యాంకుల నిర్మాణం పూర్తి చేసి 67 వేల 163 గృహాలకు 2లక్షల 62వేల మంది ప్రజలకు త్రాగునీరు అందించడం జరుగుతుందని, వనాకలం దృష్ట్యా ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్రాగునీరు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం వద్దని, పనుల నిర్వహణలో పని చేయని గుత్తేదారులను తొలగిఆంచి క్రొత్త వారిని నియమించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పనులు పూర్తయిన గ్రామాల్లో జరుగుతున్న నీటి సరఫరాలో లీకేజీలు, పైప్ లైన్లు దెబ్బతిన్నట్లయితే వెంటనే మరమ్మత్తు చేయాలని, మిషన్ భగీరథ పనుల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే నిర్మించాలని, వార్డు, గ్రామ, మ ఒడల, మున్సిపల్ స్థాయిలో ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ త్రాగునీటి సరఫరాలో అవాంతరాలు తలెత్తినట్లయితే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పనులు మరింత వేగంగా జరిగేలా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ ఇంట్రా పనులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ ఈ.ఎన్.సి మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడానికి నిర్ధేశించిన ప్రణాళికతో నీటి సరఫరా జరుగుతుందని, సురక్షిత మంచినీటిని అందించే విధానాన్ని తమ తమ గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్ వద్ద ప్రజలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవచ్చని, మిషన్ భగీరథ పనులు పూర్తి చేయడంతో పాటు నిర్వహణ బాధ్యత కూడా తీసుకున్నామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల వారిగా ప్రజల నుండి సమాచారం సేకరించి సమస్య ఉన్న ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, గ్రామ స్థాయిలో మంచినీటి సరఫరాకు అధికారులతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది సహకరించాలని తెలిపారు. ఆయా ఏజెన్సీలకు కేటాయించి పనులను పూర్తి చేసిన వెంటనే క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరీక్షించిన అనంతరం బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ఇప్పటి వరకు ఎలాంటి బిల్లులు బకాయి లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి.కృపాకర్ రెడ్డి, ఎస్.ఈ.జ్ఞాన్‌కుమార్, ఈ.ఈలు అంజన్ రావు, మధుసూదన్, పంచాయతీ రాజ్, ఈఈ.ప్రకాష్., ఏ.ఈ.లు.డి.ఈ.లు మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.పి.లు జెడ్.పి.టి.సిలు, సర్పంచులు, వివిధ ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

### -శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి



**నస్పూర్, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జీయం బి.సంజీవ రెడ్డి అన్నారు. శనివారం ఆర్కే 8 డిస్పెన్సరీలో నూతన హెచ్.బి.ఏ.1.సి ఎనలైజర్ రక్త పరీక్ష యంత్రాన్ని జీయం బి.సంజీవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఉద్యోగుల వైద్య సౌకర్యార్థం అధునాతన యంత్రాలు అందుబాటులోకి తీసుకువస్తామని, హెచ్.బి.ఏ.1.సి ఎనలైజర్ రక్త పరీక్ష యంత్రం ద్వారా సమయం వృధా కాకుండా ఉంటుందని రక్తంలోని మూడు నెలల గ్లూకోజ్ శాతాన్ని తెలుసుకోవచ్చని, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు హెచ్.బి.ఏ.1.సి ఎనలైజర్ చాలా ఉపయోగనడుతుందని అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హరితహారంలో భాగంగా జనరల్ మేనేజర్, అధికారులు ఆర్కే 8, నస్పూర్ డిస్పెన్సరీలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీయం రఘు కుమార్, ఏజీయం ఫైనాన్స్ మురళీధర్, సుధాకర్, డీజీయంలు అరవిందరావు, చిరంజీవులు, శివరావు, డీవైసిఎంఒ పి.రమేష్ బాబు, డాక్టర్లు మురళీధర్, వేదావ్యాస్, స్వప్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసిలో చేరికలు



**నస్పూర్, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న పలువురు సులభ్ కార్మికులు శనివారం ఏఐటియూసిలో చేరారు. వీరికి ఏఐటీయూసి జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల దాసు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేకల దాసు మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధిలో కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కీలకమైనదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం వివిధ రకాల కాంట్రాక్ట్ ఓట్ సోర్సింగ్ కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సులభ్ కార్మికులు లచ్చయ్య, నర్సయ్య, శ్రీనివాస్, మధునయ్య, కల్లేపల్లి రాజు, మల్లేష్, రౌతు లక్ష్మి, కన్నురు సుగుణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పేపర్ బ్యాగులు తయారు చేయడం హర్షణీయం

### -శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి

**నస్పూర్, ప్రభాతవార్త**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థి దశ నుంచే రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు స్వయంగా పేపర్ బ్యాగులు తయారు చేయడం హర్షణీయమని శ్రీరాంపూర్ ఏరియా జియం బి.సంజీవ రెడ్డి అన్నారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పేపర్ బ్యాగులను జనరల్ మేనేజర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ రెయిన్ బో స్కూల్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించడంలో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేపర్ బ్యాగులు తయారు చేసిన విద్యార్థులు, స్కూల్ యాజమాన్యాన్ని జీయం అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీయం(పర్సనల్) అరవిందరావు, డిజియం (ఐఈడి) చిరంజీవులు, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, రెయిన్ బో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఆర్‌డీఓ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నను ఆదిలాబాద్ ఆర్‌డీఓ స్రవంతి మర్యాదపూర్వకంగా కలిశారు. మొదట నూతనంగా విధులు స్వీకరించిన ఆర్‌డీఓ స్రవంతి ఎమ్మెల్యే జోగురామన్నను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్‌డీఓ స్రవంతికి అభినందనలు తెలియజేశారు. ఆమె వెంట అనిల్, సేవ్వా జగదీష్, గంద్రత్ రమేశ్ పాల్గొన్నారు.

# పట్టణంలో మహా శివ మహిమ మహోత్సవం



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని శనివారం శ్రీ మహా శివ మహిమ మహోత్సవంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ఊరేగింపులో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పాల్గొన్నారు. పరమ పూజ శ్రీ కృప రాంజీ మహారాజ్ యొక్క ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీ సంకట మోచన్ హనుమాన్ దేవాలయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సంఘ భవనం కోసం స్థలం కేటాయించాలి



**బోథ్, ప్రభాతవార్త:**

మండలంలోని సంఘ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్, పంచాయతీ సెక్రటరీ అంజయ్యలకు స్వయం కృషి రైతు సంఘం సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో స్వయం కృషి రైతు సంఘం అధ్యక్షుడు ఇట్టెడి మోహన్‌రెడ్డి, సభ్యులు సోమ శంకర్, రావుల శంకర్, మంజరి రాజారాం, చాంద్ పాషా, సిండేకర్ సుధాకర్, సింగం రమణ,పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్మికుల సమ్మె 10వ రోజులో భాగంగా నేరడిగొండ మండల కేంద్రంలోని కార్మికుల సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్‌పార్టీ బోథ్ నియోజక వర్గ నాయకుడు ఆడే గజేందర్ మాట్లాడారు. కార్మికులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడి వారి డిమాండ్స్ వెంటనే నెరవేర్చాలన్నారు. ఈకార్యక్రమంలో నేరడిగొండ మండల అధ్యక్షుడు ఆడే వసంత్, తేజాపూర్ సర్పంచ్ ప్రఫుల్ చందర్‌రెడ్డి, ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దిందా వాగును ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

**ఇండియా పాక్ బార్డర్‌ను తరలిస్తున్న దిందా**

**సీఎం ప్రత్యేక అభివృద్ధి నిధులు ఏమయ్యాయ్**

**బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



**చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :**
మండలంలోని దిందా గ్రామంలో వాగును శనివారం బీఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని దిందా అనే గ్రామం ఇండియా పాకిస్థాన్ బార్డర్‌ను తరలిస్తుందని , వర్షాకాలంలో దిదా గ్రామానికి మరియు ఇతర ప్రాంతాలకు సంబంధాలు తెగిపోతాయని ప్రభుత్వం గత 15 సంవత్సరాలు కనీసం బ్రిడ్జి నిర్మించడం విమర్శించారు. బముజన రాజ్యాధికార యాత్రలో భాగంగా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామం వద్ద వాగును సందర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి తన గజ్వేల్ నియోజకవర్గం చుట్టూ రింగ్ రోడ్డు వేసుకుంటున్నారు కానీ ఇక్కడి ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. సీఎం ప్రత్యేక అబివృద్ధి నిధి పదివేల కోట్ల నుండి కనీసం రెండు కోట్లతో దిందా వాగుపై బ్రిడ్జి ఎందుకు నిర్మించడం లేదని నిలదీశారు. ఎనిమిదేళ్ల క్రితం ఎంబీఏ విద్యార్థి రామకృష్ణ వాగులో పడి మరణించాడని గుర్తు చేశారు. రామకృష్ణ పేరిట బ్రిడ్జి నిర్సి త్తామని కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే తిరిగి ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. వాగుపై అవతలివైపు ఉన్న గ్రామస్థులకు ఫోన్‌లో మాట్లాడారు. ఆ గ్రామంలోని పాఠశాలలకు వెళ్లలేక ఆగిపోయాఇన పాఠశాల టీచర్లను కలిశారు. వర్షాకాలంలో ఆ గ్రామస్థులకు ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే చావడం ఒక్కడే మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లోనే బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు వచ్చాయని చెప్పి ఇప్పటి వరకు ఎందుకు నిర్మించడం లేదని అన్నారు. నియోజకవర్గానికి చెందిన 30 గ్రామాలు జలమయం అవుతాయని తెలిపారు. పేద ప్రజలను కాపాడేది పేద ప్రజల అవసరాలను తీర్చేది కేవలం బీఎస్పి పార్టీనేనని అన్నారు. అనంతరం కేజీబివి పాఠశాలను సందర్శించారు. కేజీబివి పాఠశాల సమస్యలతో సతమవతం అవుతుందని రోడ్లు సౌకర్యం లేదని, ఆటస్థలం లేదని, ప్రహారిగోడ కూడా కట్టలేదని విమర్శించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ మీ



జీవితాలను ఉన్నతంతగా తీర్చిదిద్దడానికే బీఎస్పి పోరాడుతుందని అన్నారు. కేతిని గ్రామంలో ఆదివాసులను కలిసి బహుజన రాజ్యం సాధించాలని అందుకు కోసం ఏనుగు గుర్తుకు ఓటేయాలని కోరారు. త్వరలోనే విద్యార్థుల సమస్యలు తీర్చాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని, జనరల్ సౌకర్యం కల్పించాలని కాంపౌండ్ నిర్మాణం , ఆటస్థలం గురించి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అర్షద్ హుస్సేన్, సిడం గణపతి, జిల్లా ఇంచార్జి సోయం చిన్నయ్య, జిల్లా అధ్యక్షులు గణపతి, మహిళా నాకురాలు రాంప్రసాద్, మండల నాయకులు గోమాసె లహంచు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మెన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలోని చైన్‌గేట్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని శనివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్ సందర్శించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందించే పాఠ్య పుస్తకాలు, దుప్పట్లను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక పద్దతిలో ప్రణాళికబద్దంగా ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని అన్నారు. ఏమైన సమస్యలు ఉన్నచో మా దృశష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహాయ, సహకారాలతో సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ రఫి, వార్డెన్ ఎ.పల్లకి తదితరులు ఉన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించఆలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి సమన్వయ కమిటి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. రక్తహీనత, పోషకాహారలోపం, తదితర సమస్యలతో చిన్నారులు అనారోగ్యం బారిన పడకుండా ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 1నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను డాక్టర్ల సలహామేరకు అన్ని పాఠశాలలకు, అంగన్‌వాడీ స్కూళ్లు, కళాశాలల్లో విద్యార్థులకు, చిన్నారులకు అందించాలన్నారు. 1నుంచి 5 సంవత్సరాలలోపు అంగన్‌వాడీ కేంద్రాలలో 53688 మంది చిన్నారులకు, జిల్లా వ్యాప్తంగా 1,91,793 మంది పిల్లలు ఈ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆశా, అంగన్‌వాడీ, పాఠశాలల, కళాశాలల, సంబందిత శాఖల అధికారులు, మున్సిపల్, పంచాయతీ, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు స్వచ్చంద సంస్థల భాగస్వామ్యంతో అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 20న అల్బెండజోల్ మాత్రలు వేసుకుని వారు 27వ తేదిన తప్పనిసరిగా మాత్రను వేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు 1నుంచి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను , 2-3 సంవత్సరాలలోపు చిన్నారులకు పూర్తి మాత్రను, 3-19 సంవత్సరాల పిల్లలకు మాత్రను నమిలి మింగేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ మాత్రల వలన ఎలాంటి సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో టాం టాం ద్వారా విస్తబృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో లోకేష్, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, సిపివో సుధీర్, జిల్లా పంచాయతీ అదికారి శ్రీలత, డిపిఆర్‌వో తిరుమల, ఆర్‌డబ్లుఎస్ అధికారి, సంక్షేమ శాఖ అధికారులు, వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

**దహెగాం ,ప్రభాతవార్త :**
దహెగాం మండలంలోని బ్రాహ్మణ చిచ్చాల గ్రామంలో శనివారం ఏఈఓ సుస్మిత రైతుల నుండి రైతు భీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రైతు భీమా దరఖాస్తు చేసుకోని రైతులందరూ దరఖాస్తుచేసుకోవలాని పట్టాదారు మరణం చెందితే ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల భీమా పొందుతారని తెలిపారు. జూన్ 18వ తేదీ వరకు డిజిటల్ సైన్ అయిన పట్టాదారులు అర్హులు అని అన్నారు. ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు చేసి, నామిని మార్చాలనుకున్న క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో రుద్రాబిషేకం



**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**
ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సతీమని కోనేరు రుక్మిణి దంపతులు భక్తి శ్రద్ధలతో స్వామి వారికి అభిషేకం, రుద్రాభిషేకం చేశారు. శనివారం జడ్పీ వైస్ చైర్మన్ దంపతులు ఆలయంలో శివమల్లన్న స్వామిని దర్శించుకుని వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోస్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు ఉన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోండి

**కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో 2023-24 సంవత్సరానికి గాను డిగ్రీలో ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ యూనివర్సిటి డిగ్రీ ప్రవేవానికి ఇంటర్ ఉత్తీర్ణత లేదా దానికి సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఎస్‌కేఈ డిగ్రీ కళాశాలలో కాగజ్‌నగర్ స్టడి సెంటర్‌లో బీఏ, బీకాం మరియు బీఎస్స కోర్సులలో అడ్మిషన్ ఆన్‌లైన్ ద్వారా తీసుకోవచ్చని అడ్మిషన్ పొందడానికి చివరి గడువు తేదీ ఈనెల 31 వరకు ఉందని కోఆర్డినేటర్ దత్తాత్రేయ తెలిపారు. ఇతర వివరాలకు 9866398678 ఈ సెల్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.